GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ ది మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 01 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మహాగణపతి దర్శనానికి 5 లక్షలకుపైగా..

ఖైరతాబాద్: గ్రేటర్‌లో నిమజ్జన కోలాహలం నెలకొంది. ప్రధానంగా హుస్సేన్‌సాగర్ తీరం భక్తులతో కిటకిటలాడింది. మరోవైపు ఖైరతాబాద్ మహాగణపతితో పాటు బాలాపూర్ వినాయక మండపం వద్ద భక్తులు భారీగా పోటెత్తారు. ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి లక్షలాదిగా తరలివచ్చారు.ఐఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం 6 గంటల నుంచే క్యూలైలన్నీ నిండిపోయాయి. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్, లక్డీకాపూల్ చౌరస్తా, నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు పోలీసులు చెమటోడ్చాల్సి వచ్చింది. ఆదివారం రాత్రి వరకు సుమారు 5 లక్షలకు పైగా భక్తులు దర్శించుకొని ఉంటారని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## బ్యానర్ సరి చేస్తుండగా.. కరెంటు షాక్

చాంద్రాయణగుట్ట,: గణేశ్ మండపం వద్ద బ్యానర్ సరిచేస్తుండగా.. విద్యుత్ షాక్ కొట్టడంతో ఓ వ్యక్తి చనిపోయాడు. రవీంద్రనాయక్ నగర్ బంజారా హెూటల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని చూసేందుకు స్థానికంగా నివసించే ఆటో డ్రైవర్ కేతావత్ భరత్ (33) వెళ్లాడు. మండపం వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్‌ను సరిచేయడానికి స్థానికంగా ఉన్న ఇంటిపైకి ఎక్కాడు. ఇంటిపై ఉన్న ఇనుపరాడ్‌ను తీసే క్రమంలో ఆ ఇంటిపై నుంచి వెళ్లిన హై టెన్షన్ తీగలకు ఇనుపరాడ్ తగలడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్‌తో భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇది గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన ఇంటిపైకి వెళ్లి చూడగా%ౌ%అప్పటికే భరత్ మృతి చెందాడు. భరత్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. వెంటనే స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇంటిపై నుంచి హై టెన్షన్ వైరు వెళ్లడం కారణంగానే భరత్ మరణించాడని, అతడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి సర్కార్ తరపున రూ. 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని, జంగమ్మెట్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో ఓ ఇంటిని కేటాయించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీపీఎం సీనియర్ నాయకుడు ఎ. కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. ఫలక్‌నుమా ఇన్స్‌స్పెక్టర్ ఆదిరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జంక్ ఫుడ్‌తో.. జరభద్రం





క్రైమ్ మిర్రర్ ప్రత్యేక కథనం

- కేలరీలు ఎక్కువ..పోషకాలు తక్కువ
- ఆందోళనకరమైన ట్రెండ్‌గా మారిన జంక్ ఫుడ్
- పిజ్జా, చీజ్‌బర్గర్లు, క్యాండీలు మరియు చిప్స్ వంటి జంక్ ఫుడ్స్‌తో తీవ్ర ఆరోగ్య సమస్యలు

జంక్ ఫుడ్ తినడం వల్ల ఊబకాయం, గుండె జబ్బులు, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, రక్తపోటు, కిడ్నీ, కాలేయ సమస్యలు, మానసిక ఆందోళన, డిప్రెషన్, పోషకాహార లోపాలు, జీర్ణ సమస్యలు, బలహీనమైన రోగనిరోధక శక్తి వంటి అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వస్తాయి. జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల బరువు పెరగడం మరియు ఊబకాయం గణనీయంగా పెరుగుతుంది, ఎందుకంటే దాని అధిక కేలరీల కంటెంట్ మరియు తక్కువ పోషక విలువలు ఉంటాయి. ఈ ప్రాసెస్ చేసిన ఆహారాలలో తరచుగా అవసరమైన పోషకాలు ఉండవు, శరీరం దాని పోషక అవసరాలను తీర్చడానికి ఎక్కువ కోరుకుంటుంది కాబట్టి అతిగా తినడానికి దారితీస్తుంది. అదనంగా, జంక్ ఫుడ్‌లో చక్కెరలు మరియు అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా తీసుకోవడం వల్ల శరీర జీవక్రియకు అంతరాయం కలుగుతుంది, కొవ్వు నిల్వను ప్రోత్సహిస్తుంది.

2లో

# జంక్ ఫుడ్ తో..' జరభద్రం'

(మొదటి పేజీ తరువాయి)

జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ ప్రాసెస్ చేసిన ఆహారాలు, తరచుగా సంతృప్త కొవ్వులు ఎక్కువగా మరియు ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు. అవసరమైన పోషకాలు లేకపోవడం జీర్ణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది, జీవక్రియను నెమ్మదిస్తుంది మరియు అనారోగ్యకరమైన బరువు పెరగడాన్ని ప్రోత్సహిస్తుంది. అదనంగా, జంక్ ఫుడ్‌లో కృత్రిమ సంరక్షణకారులు మరియు సంకలితాలను అధికంగా తీసుకోవడం వల్ల గట్ బాక్టీరియా సమతుల్యత దెబ్బతింటుంది, జీర్ణ సమస్యలకు దోహదం చేస్తుంది.

**కేలరీలు ఎక్కువ..పోషకాలు తక్కువ**

జంక్ ఫుడ్ ఆరోగ్యానికి రెట్టింపు ముప్పును కలిగిస్తుంది ఎందుకంటే ఇందులో కేలరీలు ఎక్కువగా ఉంటాయి మరియు అవసరమైన పోషకాలు ఉండవు. ఈ కేలరీలు అధికంగా ఉన్నప్పటికీ పోషకాలు తక్కువగా ఉండే ఎంపికలు బరువు పెరగడానికి దోహదం చేస్తాయి మరియు వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. శక్తి తీసుకోవడం మరియు పోషక విలువల మధ్య అసమతుల్యత పోషక లోపాలకు దారితీస్తుంది, ఇది మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది.

**పిల్లలపై జంక్ ఫుడ్ ఎఫెక్ట్..**

జంక్ ఫుడ్ పిల్లలలో స్థూలకాయం, మధుమేహం, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, కాలేయ సమస్యలు, మూత్రపిండాల వ్యాధులు, దంత సమస్యలు మరియు మానసిక రుగ్మతలకు దారితీస్తుంది. ఈ ఆహారాలలో పోషకాలు తక్కువగా ఉండి, చక్కెర, ఉప్పు, మరియు అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి, ఇది పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. పిజ్జా, చీజ్‌బర్గర్లు, క్యాండీలు మరియు చిప్స్ వంటి జంక్ ఫుడ్స్‌లో ఉప్పు మరియు చక్కెర ఎక్కువగా ఉంటాయి, ఇవి పిల్లలకు ఆకర్షణీయంగా ఉంటాయి. జంక్ ఫుడ్ తయారీదారులు కూడా కార్టూన్ మస్కట్‌లు, సోషల్ మీడియా ప్రచారాలు మరియు పండుగ రంగుల వంటి వాటితో పిల్లలను లక్ష్యంగా చేసుకుంటారు. అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవడం వల్ల ఊబకాయం మరియు ఇతర ప్రతికూల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చాలా మంది ఆరోగ్య నిపుణులు భావిస్తున్నారు.

# బాలాపూర్ గణేష్ దర్శనానికి బారులు తీరిన భక్తులు



గణేష్ మండప నిర్మాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ లో ఏర్పాటు చేసిన స్వర్ణ గిరి ఆలయ నమూనాలో కొలువైన బాలాపూర్ గణేశుడి దర్శనానికి ఆదివారం నాడు భక్తులు భారీ ఎత్తున బారులు తీరడంతో గణనాథుని నామస్వరణతో మార్మోగింది. ప్రతి ఏటా బాలాపూర్ గణేష్ మండపం కొత్త ఆలయ నమూనాలో ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రత్యేకత అందులో భాగంగానే ఈ యేడు స్వర్ణ గిరి ఆలయ నమూనాలో బాలాపూర్ గణేష్ మండపం నిర్మాణం చేపట్టడం జరిగింది. దీంతో ఈ యొక్క నిర్మాణం ఆ గణనాథుని దర్శించుకునే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆదివారం సెలవు రోజు కావడంతో పెద్ద ఎత్తున బాలాపూర్ గణేష్ దర్శనానికి భక్తులు బారులు తీరగా అందుకు తగ్గట్టుగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఎత్తున భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు అంతేకాకుండా పోలీసులు కూడా తమ విధులలో భాగంగా ఎటువంటి ఆటంకాలు భక్తులకు లేకుండా ఏర్పాట్లతో పాటు పర్యవేక్షణ కూడా చేయడంతో గణనాథుని దర్శనానికి వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బాలాపూర్ గణనాథుని దర్శనం చేసుకోవడం జరిగింది.



## తెలంగాణ ఉద్యమకారుల కి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ కి లేఖ.

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఈరోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకి ఖమ్మం నగరం లో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లోక సభ ప్రతిపక్ష నాయకుడు మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు శ్రీ: రాహుల్ గాంధీ గారికి పోస్ట్ కార్డ్ పై మన తెలంగాణ ఉద్యమ కారుల కి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైనా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 చ: గ: స్థలాన్ని ,గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నగదుని ,పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తమ మానిఫెస్టో లో పొందుపరచటం జరిగింది .ఈ హామీలను అమలుచేయాలని రాసి పోస్ట్ బాక్స్ లో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే .వి. కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ ,పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , షేక్ నాగులు మీరా , సయ్యద్ బురాన్, బాలిని భాస్కర్ రెడ్డి,భూక్యా శ్రీనివాస్ నాయక్ ,బాధావత్ రాంబాబు, గోపయ్య గౌడ్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,అజ్మీరా వీరన్న, యాకూబ్, పెళ్ళూరు విజయ్ కుమార్,అల్లిక సంతోష్ యాదవ్, రెడ్డబోయిన వరలక్ష్మి, కొరివి ధనలక్ష్మి, నారపొంగు సైదులు ,కడియాల వెంకటి,లంజపెల్లి బాబు,నాగేశ్వరరావు, కామని అనంత లక్ష్మి, ధనలక్ష్మి, స్వరూప, కమలమ్మ,ఆకారపు కృష్ణవేణి, యాకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- యాదాద్రి భువనగిరి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు: బోయ రాములు**



**చౌటుప్పల్, ఆగస్టు 31, (క్రైమ్ మిర్రర్):** 2004 సెప్టెంబర్ 01 నుండి అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బోయ రాములు మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 01న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 10:00 గంటలకు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదో తెలిపారు. కాబట్టి అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్నం 03:00 గంటలకు హైదరాబాదులోని ఆర్ టీ సీ కళాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభకు కూడా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పసూన్నర్ గ్రామం పెద్ద చెరువు వాగు పైన బ్రిడ్జి నిర్మించాలి

కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం పరిధిలోని పస్నూర్ గ్రామంలో ఉన్న పెద్ద చెరువు వాగు పైన బ్రిడ్జి నిర్మించాలని రైతు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసి పాక ముత్తిలింగం అన్నారు. ఆదివారం పస్నూర్ గ్రామంలో ముత్యాలమ్మ గుడి నుండి పులి కుంట్ల సుంకిశాలకు అనుసంధానంగా ఉన్న రోడ్డు దారి వేయాలని ఆయన అన్నారు. పెద్ద చెరువు వాగు ఎక్కువ రావడంతో రైతుల పొలాలకు వెళ్ళే దారిలో ఉన్న వాగు దాటడం కష్టంగా ఉందని పంటలకు పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బంది జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మిస్తే వందలాది మంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, తక్షణమే ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి అంచనా వేసి కాంట్రాక్టర్ ని పిలిచి బ్రిడ్జిని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందికరంగా ఉన్న



యూరియాని అందుబాటులోకి తేవాలని రోజుల తరబడి పడి కాపులు కాస్తు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి ఇబ్బందులకు గురవుతున్నారని ఒకటి సెప్టెంబర్ 1 న జరిగే తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆకారం కాశయ్య, చెట్టిపల్లి నరసింహ, వెంకట్ రెడ్డి, చెట్టిపల్లి మాసయ్య, గంటెల అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినాయక విగ్రహానికి హెల్మెట్ ధరించి ఊరేగించిన మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు: ట్రాఫిక్ సిఐ నరసింహ

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సిఐ నరసింహ పేర్కొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని ఆదివారం ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక బండ చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినాయకుడి విగ్రహానికి బైక్ పై హెల్మెట్ ధరించి ఊరేగించారు. అనంతరం కారులో వినాయకుడి విగ్రహానికి సీట్ బెల్ట్ ధరించి చెరువు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయే అవకాశం



ఉంటుందన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన తాము ప్రమాదాలకు గురి కావడమే కాక ఎదుటివారిని ప్రమాదాల బారిన పడేలా చేస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ కి లేఖ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్:** ఖమ్మం నగరంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు లోక సభ ప్రతిపక్ష నాయకుడు మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ కి పోస్ట్ కార్డ్ పై మన తెలంగాణ ఉద్యమ కారులకు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైనా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 250 చ.గ. స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నగదు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తమ మానిఫెస్టో లో పొందుపరచటం జరిగింది . ఈ హామీలను



అమలుచేయాలని రాసి పోస్ట్ బాక్స్ లో వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా కే.వి. కృష్ణారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అర్వపల్లి విద్యాసాగర్ పగడాల నరేందర్ బచ్చల పద్మచారి షేక్ నాగులు మీరా సయ్యద్ బురాన్ బాలిని భాస్కర్ రెడ్డి భూక్యా శ్రీనివాస్ నాయక్ బాధావత్ రాంబాబు , గోపయ్య గౌడ్ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , అజ్మీరా వీరన్న , యాకూబ్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , అల్లిక సంతోష్ యాదవ్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , నారపోంగు సైదులు , కడియాల వెంకటి , లంజపెల్లి బాబు , నాగేశ్వరరావు , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప , కమలమ్మ ఆకారపు కృష్ణవేణి యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## కామ్రేడ్ కప్పల నరసింహకు ఘన నివాళి అర్పించిన సిపిఐ నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 31(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి కప్పల నరసింహ మృతదేహంపై పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జనగాం గ్రామ శాఖ నాయకులు మృతదేహంపై ఎర్రజెండా కప్పి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కప్పల నరసింహ పార్టీ కోసం జీవితాంతం కృషి చేసిన నిజమైన కమ్యూనిస్ట్ కార్యకర్త అని ఆయన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. గ్రామస్తులు, బంధుమిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమ యాత్రలో నివాళులు అర్పించారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** గణపతి నవరాత్రుల సందర్భంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలి కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా సంగం సభ్యులు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి గణపతి నవరాత్రులను నిర్వహించమన్నారు. నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. గణనాథుడు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, ఉపాధ్యక్షులు వృదయ్ కుమార్ నేత , గద్దె శంకరయ్య నేత, ప్రధాన కార్యదర్శులు రాపోలు అశోక్ నేత , అంకం గోపాల్ నేత, కోశాధికారి గాజుల రమేష్, ప్రధాన సలహాదారులు జక్క దుర్గేష్ ,గాజుల అనంతస్వామి, దాసరి నాందేవ్, శిరాందాస్ బుచ్చన్న, సభ్యులు , నాగ శేఖర్, సతీష్, నన్న రమేష్, గజం నరసింహ, బిట్లా పాపయ్య , విశ్వనాథ్, శెట్టి అశోక్ ,ఎస్. సురేష్ కుమార్, మనోహర్, శ్రీను, సుబ్రహ్మణ్యం, నామాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

- కల్వకుర్తిలో ఘనంగా వేపచెట్టు గణేష్ 50వ వార్షికోత్సవం
- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 5వేల మందికి అన్నదాన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** యువత విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని వేపచెట్టు గణేష్ ను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వేప చెట్టు గణేష్ 50వ వార్షికోత్సవ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గత ఏడాది విగ్నేశ్వరుని లడ్డు దక్కించుకున్న ఎన్ఆర్ఐ కొప్పుల హర్షవర్ధన్ రెడ్డి (ఆస్ట్రేలియా) సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేప చెట్టు గణేష్ మండపం వద్ద 5వేల మందికి అన్నదానం చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎద్మ సత్యం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు నక్క ప్రదీప్, కిషోర్, సత్యం, సాయి, గణేష్, పవన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా...?

- కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కల్వకుర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రేష్మబేగం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కోల్పోతున్నామని కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి పట్టణ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రేష్మబేగం ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు చోరీపై నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఆదివారం ఏఐసీసీ మహిళా విభాగం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం పిలుపునివ్వడంతో కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీసులు స్వంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రేష్మబేగం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార దర్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టులు చేస్తే భయపడేది లేదని అన్నారు. అక్రమ అరెస్టులతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత చేస్తున్న ఉద్యమాన్ని ఆపలేదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ముందస్తు అరెస్టయిన వారిలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఝాన్సీ, పర్వీన్ బేగం, గంగా, లలిత, తదితరులు ఉన్నారు.

# కోదాడ నియోజకవర్గ దివ్యాంగుల చేయూత పెన్షన్దారుల సన్నాహక సమావేశం



**కోదాడ ఆగస్టు 31 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: పట్టణంలోని స్థానిక ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో దివ్యాంగుల చేయూత పెన్షన్ దారుల కోదాడ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలకు 4000 రూ, వికలాంగులకు 6000 రూ, పెన్షన్లు ఇస్తానని చెప్పి మోసం చేరడాన్ని ఆరోపించారు అదేవిధంగా చేయూత పెన్షన్దారులందరకు పెన్షన్లను ఇవ్వలేని ముఖ్యమంత్రి గద్దె దిగిపోవాలని హెచ్చరించారు పెన్షన్లను పెంచాలని హైదరాబాద్ లో సెప్టెంబర్ నెలలో లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలతో మహా గర్జన సభను ఏర్పాటు చేసి చేయూత పెన్షన్ దారుల శక్తిని చూపెడతామని హెచ్చరించారు పక్క రాష్ట్రంలో 4000 రూ, 6000 రూ, పెన్షన్లను ఇస్తున్నారని గుర్తు చేస్తూ అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీహెచ్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు , ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర సురేష్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, జిల్లా నాయకులు పులి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎం ఎస్ పి జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న, జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు, జిల్లా నాయకులు మారపంగు రామంజి మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వృద్ధురాలికి దహన సంస్కారాలు నిర్వహించిన ముస్లిం యువకులు

- యువకులను అభినందించిన పట్టణ ప్రజలు

**కోదాడ ఆగస్టు 31 క్రైమ్ మిర్రర్:** పట్టణం లోని స్థానిక ఉర్దూ స్కూల్ సమీపం లో నివాసం ఉంటున్న అనాధ రాజమ్మ అనే ముసలమ్మ మరణించగా అన్నీ తామే అయ్యి ముస్లిం యువకులు రాజమ్మకు దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ యువకులు మాట్లాడుతూ సహాయం చేయడానికి గొప్ప మనసు ఉంటే చాలని కులం,మతం,గోత్రం తో పని లేదన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం మృతురాలిని ఖననం చేయటం తో పలువురు పట్టణ ప్రజలు ఆ యువకులను అభినందించారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం

**కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ ముత్తినేని కోటేశ్వరరావు**

**అనంతగిరి ఆగష్టు 31 క్రైమ్ మిర్రర్::** అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం చరిత్రాత్మకమని మండల కాంగ్రెస్ బీసీ నాయకులు,స్వర్ణ నంది అవార్డు గ్రహీత డా.ముత్తినేని కోటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు.పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దేశ రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో పండగ వాతావరణం సంతరించుకుందని ఆయన తెలిపారు.బీసీల పక్షాన నిలబడి అనునిత్యం బీసీల అభివృద్ధికి కృషి చేసే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు బీసీలందరూ రుణపడి ఉంటారని అన్నారు.





## దుర్గానగర్‌లో మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌దుర్గానగర్‌లో మాజీ యువ మోర్చా అధ్యక్షులు బల్ల శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ 125వ మన్‌కీ బాత్ ప్రసంగాన్ని వీక్షించారు. మైలార్‌దేవ్‌పల్లి%-%2 విభాగం అధ్యక్షులు సూరెడ్డి వినయ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న వరదలు, భూస్కలనం కారణంగా కలిగిన నష్టంపై ప్రధాని మోదీ గాఢమైన విచారం వ్యక్తం చేశారన్నారు. అలాగే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, సైన్యం, స్థానిక స్వచ్ఛంద సేవకులు చేసిన రక్షణ, సహాయక చర్యలను అభినందించారన్నారు. కష్ట సమయంలోనూ ప్రజల ధైర్య సాహసాలను ప్రస్తావిస్తూ జమ్మూ అండ్ కాశ్మీర్‌లోని పుల్వామాలో తొలి డే%-%నైట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణ, అలాగే డల్ సరస్సులో జరిగిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో యువ ఆటగాళ్ల ప్రతిభను ప్రశంసించారన్నారు. రాబోయే పండుగల సందర్భంలో ప్రజలు వోకల్ ఫర్ లోకల్ ఆత్మస్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని, ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక బలమైన అడుగు అవుతుందని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ స్టేట్ నాయకులు అడికే రాజు, యు.ప్రభాకర్, డి.వేణుకుమార్, గూడూరి అంజి, కొండల్‌రెడ్డి, జె.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల గార్డెన్స్‌లోని గణనాథుడికి పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. 7వ డివిజన్‌లోని తిరుమల గార్డెన్స్ కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడికి మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## స్నేహితురాలి కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు

**అనంతగిరి ఆగష్టు 31 క్రైమ్ మిర్రర్:** అనంతగిరి: స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు.తమతో చదివిన చిన్ననాటి స్నేహితురాలు భర్త ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు.ఎలాగైనా స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని స్నేహితురాలి పిల్లల పేరు మీద పిక్స్ డిపాజిట్ చేసి చెక్కును స్నేహితురాలు సునీతకు అందజేశారు.వివరాల్లోకి వెళ్తే మండలంలోని మొగలాయికోట గ్రామానికి చెందిన పొరళ్ళ సునీత బాల్యమిత్రులంతా కలిసి కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.41500వేలను సేకరించారు.భవిష్యత్ లో కుటుంబానికి అడ్డంగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఆనగదును ఆదివారం స్నేహితురాలికి



అందజేశారు.ఇందులో బాల్య మిత్రుల బృందం కె శ్రీకాంత్, మమత, లలిత, శివ, భవాని, రామారావు, బి గోపి, కె గోపి, అమీర్ పాషా, అమీర్ సాహెబ్, అనిల్, రామకృష్ణారెడ్డి, హరికృష్ణ, ఎం గోపి,గోవర్ధన్ చారి, దుర్గాప్రసాద్, ఉపేందర్, ఉష, సఫియా, జమాల్బి, శ్రీను, భార్గవ్, వినోద్,బి గోపి,షమీన,రమ్య పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడు

**గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించిన పంతం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ముదిరాజ్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి పూజలు భక్తుల సమక్షంలో సీనియర్ రిపోర్టర్ పంతం వెంకటేశ్వర్లు సతీమణి పద్మ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విఘ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి రెండవ రోజు మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు కమిటీ సభ్యులు శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు





వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొని నుంచి భారీ గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఏడున్నర గంటల నుండి పూజలు ప్రారంభం అవుతాయి కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోరారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భాజపా శ్రేణులు






**చౌటుప్పల్, ఆగష్టు 31( క్రైమ్ మిర్రర్):** బీహార్ లో జరిగినటువంటి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత ప్రదాని నరేంద్రమోడీ మాతృమూర్తి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి, మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, జిల్లా ఉపాధ్యక్షులు శాగా చంద్ర శేఖర్ రెడ్డి, దూదల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, పొట్టబతిని బాలరత్నం, గోశిక పురుషోత్తం, లాగ్గోని పాండు, దిండు భాస్కర్ గౌడ్, పబ్బతి శేఖర్ గౌడ్, ఎల్లంకి పాండు గౌడ్, చౌట దేవేందర్ గౌడ్, పందుల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సగ్గుర్తి ప్రకాష్ పదవి విరమణ వేడుక



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** ఆయుష్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దలు సగ్గుర్తి ప్రకాష్ ఉద్యోగ విరమణ కార్యక్రమం టిఎన్జీవో ఫంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీ జీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టి ఈ జెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రకాష్ గారు మెడికల్ డిపార్ట్మెంట్లో ప్రత్యేకమైన ఆయుర్వేద ఫోరం ఏర్పాటు చేసి ఆయుష్ పౌరాణికి రాష్ట్ర అధ్యక్షుడిగా మన ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడం మన జిల్లాకే గర్వకారణం వారి సేవలు టీఎన్జీఎస్ యూనియన్ కి ఎనలేని వని కొనియాడారు. ప్రకాష్ దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ విజయ్ కుమార్ టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ రావు అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ సహాయ కార్యదర్శి పెద్దినేని రాధాకృష్ణ టౌన్ అధ్యక్షులు ప్రభాకర చారి జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలో మన్ కీ బాత్ వీక్షించిన నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్‌ను అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ కృష్ణానగర్ కాలనీలో బూత్ నెంబర్ 239లో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీశైలం నివాసంలో వీక్షించారు. ప్రధానమంత్రినరేంద్రమోడీ మాట్లాడుతూ నా దేశ ప్రజలారా అందరికీ నమస్కారం ఈ వర్షాకాలంలో వస్తున్న ప్రకృతి వైపరీతాయలు దేశాన్ని పరీక్షలకు గురి చేస్తున్నాయన్నారు. గత కొన్ని వారాలుగా మనం వరదలు, కొండ చరియలు విరిగిపడడం లాంటి పెద్ద విధ్వంసాలను చూశామన్నారు. కొన్ని చోట్ల ఇల్లు శిథిలమైతే మరికొన్ని చోట్ల పొలాలు మునిగిపోయాయన్నారు. చాలా కుటుంబాలు విధ్వంసానికి గురైయ్యాయన్నారు. నీటి వేగానికి వంతెనలు రోడ్లు కొట్టుకుపోయాయన్నారు. ఎంతో మంది ప్రజల జీవితాలు ఆపదలో చిక్కుకుపోయాయన్నారు. ఈ సంఘటనలు ప్రతి భారతీయులను బాధపెట్టాయన్నారు. తమ ప్రియమైన కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న వారి దుఖం మన అందరిదీ అయిందన్నారు. ఎక్కడైతే ఆపద వచ్చిందో అక్కడ ప్రజలను రక్షించడానికి మన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌జిఆర్‌ఎఫ్ బందాలు తక్కిన రక్షణ దళాల వారందరూ కూడా రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కోకన్వీనర్ అండ్ శక్తి కేంద్రం ప్రముఖ్ సాబాద విజయ్‌కుమార్, బూత్ అధ్యక్షులు బీట్కూరి సతీష్, సులిగే శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిస్వార్థ సేవకు ఘన సన్మానం

- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు
- "కస్తాల సత్యనారాయణ " ఉద్యోగ విరమణ కార్యక్రమం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మధిర నియోజకవర్గం, పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి కొనేదన శ్రీనివాసరావు (బుల్లెట్ శీనన్న) ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు మరియు ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ, టి జి ఓ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో కీలకపాత్ర పోషించారు.

